జయశంకర్ సేవలు మరువలేనివి



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



గరిడేపల్లి : సంఘమిత్ర కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు మరువలేనివని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుంటుపల్లి శ్రీనివాస్, అధ్యాపకులు బ్రహ్మాచారి, మహేష్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంజేపీటీ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో గల ఎంజేపీటీ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేపల్లి శ్రీనివాస్, ఏటీపీ నాగరాజు, డిప్యూటీ వార్డెన్ సోమయ్య, సీటీఓ గోపాలరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌ఎస్‌లో..

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి హెచ్‌ఎం బట్టు మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, శౌరి, అన్నపూర్ణ, నర్సింహారావు, నాగమణి, హస్రున్, భానుమతి, జానయ్య, వెంకట్‌రెడ్డి, యాదగిరి, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌సాహెబ్, సరస్వతి, వినోద్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మునగాలలో..

మునగాల : మండలంలో బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఆర్‌ఐ ఎస్.రామారావు, సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, సిబ్బంది, రిటైర్డు ఉద్యోగులు, మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి టి.చంద్రశేఖర్, సిబ్బంది.. జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్, సంఘమిత్ర, ఎంపీడీఓ కార్యాలయాల్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ సరోజ, ఏపీఎం అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దివంగత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి.వి జయనాయక్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్.జాని పాషా, కర్నాటి శ్రీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అంత్యాతండాలోని ప్రభుత్వ పాఠశాలలో..

మఠంపల్లి : మండలంలోని అంత్యాతండాలో గల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి హెచ్‌ఎం ఎస్‌కె మస్తాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ చేసిన కృషిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిత్తలూరి అనిల్‌కుమార్, బానోతు బాలాజీ, బెల్లంకొండ భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ నిర్మాత జయశంకర్

పాలకవీడు : తెలంగాణ ఉద్యమ నిర్మాత, విఖ్యాత విద్యావేత్త ఆచార్య జయశంకర్ అని ఇంచార్జి తహసీల్దార్ కమలాకర్ తెలిపారు. బుధవారం జయశంకర్ జయంతిని పురస్కరించుకుని తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

మోతె ఎంపీడీఓ కార్యాలయంలో..

మోతె : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి ఎంపీడీఓ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : పట్టణంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి నాయకులు కోమర్రాజు వెంకట్, బొడ్డుపల్లి సుందరయ్య, ఆకారపు వెంకటేశ్వర్లు, సురేంద్రచారి, లింగాచారి, సత్యనారాయణచారి, భాస్కరాచారి, లక్ష్మయ్యచారి, శివ, సైదాచారి, శివకృష్ణ ఉన్నారు.



నేరేడుచర్ల : రామాపురంలోని ఎంజేపీటీ బీసీ బాలుర గురుకులంలో..



పాలకవీడు : తహసీల్దార్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు



నడిగూడెం : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



మఠంపల్లి : అంత్యాతండాలోని పాఠశాలలో..



మోతెలో..



నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న బీసీ హక్కుల సాధన సమితి నాయకులు



మునగాల : ఎంపీడీఓ కార్యాలయంలో..

క్లుప్తంగా

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి

కోదాడరూరల్ : నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న వారికి అవకాశం కల్పించాలని ఆ పార్టీ సీనియర్ నాయకుడు గాలి శ్రీనివాస్‌నాయుడు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కోరారు. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఈ అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం పనిచేస్తున్నామని.. నామినేటెడ్ పదవుల్లో తమకు అవకాశం ఇస్తే పార్టీ కోసం మరింత ఉత్సాహంగా పనిచేస్తామని తెలపగా, మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

శిశు సంరక్షణ కిట్లు పంపిణీ



కిట్లు పంపిణీ చేస్తున్న సూపర్‌వైజర్, ట్రస్టు చైర్మన్, టీచర్లు

చిలుకూరు : తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చిలుకూరు మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కథారం చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో తల్లులకు శిశు సంరక్షణ కిట్లను సూపర్‌వైజర్ ఉపేంద్ర పంపిణీ చేశారు. అదేవిధంగా మౌలానా మహబూబి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు. చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు శ్రీరామాంజనేయులు, మధునాభే గం, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు విలాసకవి నిర్మల, అరుణ, లక్ష్మి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

మోతె : మండలంలోని విభళాపురం గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు బచ్చలకూరి వెంకటేశ్వర్లు, కోదాడ ఇంచార్జి ఏపూరి రాజు ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బైరపంగు విజయ్‌మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి బొడ్డు కుటుంబరావు, దైద శ్రవన్, గంట వీరబాబు, యాతాకుల ప్రభాకర్, నవీన్, గంట లక్ష్మణ్, సాయి, వెంకన్న, వెంకటేశ్వర్లు, రాంబాబు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

వాగులో గుర్రపుడెక్క తొలగించాలి



నీటిప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్కను పరిశీలిస్తున్న ఎర్నేని బాబు తదితరులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని షిర్డీసాయినగర్ వెంట ఉన్న వాగులో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గుర్రపుడెక్కను తొలగించాలని మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం వాగులో గుర్రపు డెక్కను ఆయన పరిశీలించి మాట్లాడారు. వాగులో గుర్రపుడెక్క ఉండటంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో పాటు వర్షాలు వచ్చినప్పుడు నీరు దిగువకు వెళ్లకుండా పొంగి కాలనీలోని ఇళ్లల్లోకి వస్తుందనే విషయాన్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రవరం పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, సుబ్బారావు, ప్రసాద్, కృష్ణారావు, భాస్కర్, కాలనీవాసులు ఉన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

మోతె : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని మోతె మండల ప్రత్యేక అధికారి సీతారాం నాయక్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని రావిపహాడ్ గ్రామంలో అవెన్యూ ప్లాంటేషన్‌ను పరిశీలించి కూలీలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇథనాల్ కంపెనీ నిర్మాణ పనులను పరిశీలించారు. రావిపహాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. విధి నిర్వహణలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులతో హాజరు రిజిస్టర్‌లో సంతకాలు పెట్టించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

హుజూర్‌నగర్ : చిన్నారులలో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు వేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్‌నాయక్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాల, అంగన్‌వాడీ టీచర్లకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 11న నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పద్మ, నూర్జహాన్ బేగం, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు కృషిచేయాలి

గరిడేపల్లి : నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ సరోజ కోరారు. ఈ నెల 11న నిర్వహించబోయే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంపై బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంఈఓ చత్రునాయక్, డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి, ఏపీఓ సురేష్, సూపర్‌వైజర్ రేవతి పాల్గొన్నారు.

ముందస్తుగా తిరంగా రాఖీ పండుగ



సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్‌కు రాఖీ కట్టిన విద్యార్థులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని గ్రీన్ వుడ్, కృష్ణవేణి స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ముందస్తుగా తిరంగా రాఖీ వేడుకలు జరుపుకున్నారు. ఆగస్టు 15ను పురస్కరించుకొని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన మూడు రంగుల రాఖీలను ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులు, నాయకులకు కట్టి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, సీఐ చరమందరాజు, న్యాయవాదులకు, పోస్టల్, పోలీస్, జైల్, బ్యాంకు, ఇతర ప్రభుత్వ అధికారులకు, నాయకులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో చైర్మన్ మర్రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ

నడిగూడెం : మండలంలో బుధవారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఇళ్లకు వెళ్లి డోర్ స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు అంటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు బండారు వీరబాబు, నాయకులు ఓరుగంటి పురుషోత్తం, మూల భిక్షం రెడ్డి, కేశగాని పాపయ్య, మామిడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నడిగూడెం : పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కరివిరాల మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పాఠశాలలో విధులు బహిష్కరించి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపి మాట్లాడారు. గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ నాగయ్య, సిబ్బంది సారిక, సీతమ్మ, రవి పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో పిల్లలకు వస్త్రదానం

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన వేముల శివలక్ష్మి, రవిల కుమార్తె ధాత్రి 5 వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక జీప్సీ అనాథాశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టవల్స్ అందజేశారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త ఆకుల రాము, భరద్వాజ్, ఫణి, వీరకుమారి, పార్వతి, ఆశ్రమ నిర్వాహకులు ధన్‌పాల్ చిన్ని పాల్గొన్నారు.

నృసింహుని నిత్యకల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని బుధవారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రుత్విగ్వరణం, పంచగవ్య ప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లి రావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు ఉన్నారు.

77వ అడ్మిషన్ అందజేత



విద్యార్థికి అడ్మిషన్ అందజేస్తున్న హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతిలో ఈ ఏడాది 77 మంది విద్యార్థులు చేరినట్లు ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థికి 77వ అడ్మిషన్ అందజేసి మాట్లాడారు. పాఠశాలలో నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తుండడంతో అడ్మిషన్ల సంఖ్య పెరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

మేళ్లచెరువు : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేళ్లచెరువులో ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నేటికీ అమలు పరచలేదన్నారు. ఉమ్మడి మండలంలోని విద్యార్థులు ఇంటర్ విద్యకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని, ఇక్కడ సిమెంట్ పరిశ్రమలు ఉన్నా టెక్నికల్ విద్య అందించడానికి కాలేజీ లేక విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేక పోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుండు సైదులు, బద్దుల సైదులు, శ్రీను, స్వామి, మస్తాన్, ఉప్పలమ్మ, భూలక్ష్మి, అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల అరెస్ట్



నేరేడుచర్ల : అరెస్టయిన మధ్యాహ్న భోజన కార్మికులు

నేరేడుచర్ల : తమ సమస్యలు పరిష్కరించాలని బుధవారం చలో హైదరాబాద్ చేపట్టిన నేపథ్యంలో మధ్యాహ్న భోజనం కార్మికులను నేరేడుచర్ల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. అరెస్టయిన వారిలో మధ్యాహ్న భోజన కార్మికులు మొగిలిచర్ల రుద్రమ్మ, చందమళ్ల మంగమ్మ, కృష్ణకుమారి తదితరులు ఉన్నారు.

నడిగూడెం : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించతలపెట్టిన నేపథ్యంలో స్థానిక పోలీసులు మధ్యాహ్న భోజన కార్మికులకు హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో శ్రీరాముల ఉమ, షేక్.రహీం ఉనీసా, మేకపోతుల పద్మావతి, తుంగం నరస్వతి, ధనలక్ష్మి, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఉన్నారు.

ప్రసవాల సంఖ్య పెంచడమే లక్ష్యం

- జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్



నేరేడుచర్లలోని పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్

నేరేడుచర్ల : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేడమే ప్రధాన లక్ష్యమని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి పి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రికి సంబంధించిన అన్నీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా జనవరి నుంచి నేటి వరకు 16 డెంగీ కేసులు నమోదు అయ్యాయని, ఎటు వంటి మరణాలు సంభవించలేదన్నారు. మలేరియా, చికున్ గూన్య లాంటి కేసులు నమోదు కాలేదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి వారం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ర్యాపిడి రెస్పాన్స్ టీంలను నియమించామని అన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 పడకల ఆసుపత్రి ఎంతో అవసరమని విలేకరులు అడిగిన ప్రశ్నకు తాము కూడా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని అన్నారు. ఆయన వెంట జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ నాజియా, వైద్యాధికారిణి పున్నా నాగిని, సీహెచ్‌ఓ శ్రీనివాస్ తదితరులున్నారు

రిటైర్డు ఉద్యోగులు సమాజసేవకు పాటుపడాలి

- రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీతరామయ్య



రిటైర్డు ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీతరామయ్య

మునగాల : ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు తమ శేష జీవితంలో సమాజ సేవకు పాటుపడాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీఎస్‌జీఆర్‌ఈఏ) రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతరామయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టిన రిటైర్డు ఉద్యోగుల సంఘం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు శాఖమూడి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీతరామయ్య మాట్లాడారు. మండల కేంద్రంలో రిటైర్డు ఉద్యోగుల సహకారంతో భవన నిర్మాణం చేపట్టడం హర్షణీయమన్నారు. భవన నిర్మాణానికి రూ.పది లక్షల విరాళం ప్రకటించిన మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయురాలు కొర్రా లక్ష్మి తులిశమ్మను ఆయన అభినందించారు. కాగా, భవన నిర్మాణానికి 16 మంది రిటైర్డు ఉద్యోగులు ఒక్కొక్కరు రూ.లక్ష చొప్పున, మరో 16 మంది రూ.50వేల చొప్పున విరాళాలు ప్రకటించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.లక్ష్మీనరసింహారావు, జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు యస్.సుదర్శన్‌రెడ్డి, బి.రాంబాబు, సంఘం కమిటీ మండల అధ్యక్ష, కార్యదర్శులు, రిటైర్డు ఉద్యోగులు, రాజకీయ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నల్లపాటి శ్రీనివాస్, బుర్రి శ్రీరాములు, దేవరం వెంకటరెడ్డి, డాక్టర్ వేమూరి సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి, అర్వపల్లి శంకర్, అంకతి అప్పయ్య, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, డి.స్టాలిన్‌రెడ్డి రిటైర్డు ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టీయూ నాయకులు

కోదాడరూరల్ : ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓరుగంటి నాగేశ్వరరావు, బంధం వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండలంలోని కాపుగల్లు, గుడిబండ, కూచిపూడితో పాటు పట్టణంలోని బాలాజీనగర్, అంబేద్కర్ కాలనీలలో గల ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పీఆర్సీ నివేదికను తెప్పించుకొని 52 శాతం ఫిట్‌మెంట్‌లో అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. పదోన్నతులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళ కోకన్వీనర్ ఎం.వెంకటరమణ, బి.రామచంద్రారెడ్డి, ఉపేందర్, సుధాకర్, మోతిలాల్, హరిప్రసాద్, పుల్లయ్య, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

సత్ప్రవర్తన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని సీఐ చరమందరాజు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని శ్రీనగర్ కాలనీలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చట్టాలు బలోపేతంగా ఉన్నాయని చెప్పారు. మంచి భవిష్యత్ కోసం యువత సన్మార్గంలో నడుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించాలని, వారిపై దాడులను నివారించాలని అన్నారు. చిన్న చిన్న నేరాలకు పాల్పడ్డా వారి జీవితం జైలు పాలవుతుందని స్పష్టం చేశారు. శాంతియుతంగా ఉంటే పట్టణంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు. చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి ఆయన వివరించారు. సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ బల రామిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలకు లోబడి నడుచుకోవాలి

అనంతగిరి : ప్రతిఒక్కరూ చట్టాలకు లోబడి నడుచుకోవాలని కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలు సృష్టించవద్దని, అందరూ ఐక్యమత్యంగా ఉండాలన్నారు. సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కల్పించారు. స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి



మునగాల : కలకోవలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

హుజూర్‌నగర్ : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని డాక్టర్ చందన్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

డబ్బాపాలు వద్దు.. తల్లిపాలు ముద్దు

మునగాల : తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని కలకోవలో గల రెండవ అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది, ఏఎన్‌ఎం నాగమణి బుధవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం నాగమణి మాట్లాడుతూ.. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. డబ్బాపాలు వద్దని, తల్లిపాలే ముద్దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ బుర్రి శైలజ, ఆశావర్కర్లు దొంతగాని నాగమణి, కందుకూరి మరియమ్మ, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

బోనాల సంబరం



వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నడిగూడెం : మండల కేంద్రంలోని ఎస్‌వీ టెక్నో స్కూల్‌లో బుధవారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు బోనాలు ఎత్తుకోగా, పలువురు విద్యార్థులు పోతరాజుల వేషధారణలో విన్యాసాలు చేసి ఆకట్టుకున్నారు.

సీనియర్లు.. జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

కోదాడరూరల్ : ఇంటర్మీడియట్ సీనియర్ విద్యార్థులు.. జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలని ఎస్‌ఆర్‌ఎస్ ఐఐటీ, మెడికల్ కళాశాల చైర్మన్ వడ్డె రాజేష్‌చౌదరి అన్నారు. బుధవారం పట్టణంలో హుజూర్‌నగర్ రోడ్డులో గల గర్ల్స్ క్యాంపస్‌లో నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీలో ఆయన మాట్లాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపల్ జీ.వీ, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.